అయ్యప్ప స్వాముల ఇరుముడి

అయ్యప్ప స్వాముల ఇరుముడిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, డిసెంబర్ 3: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం స్వాముల ఇరుముడి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. తొలుత పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గురుస్వామి యార్లగడ్డ శ్రీనివాసరావు, మిడతా శ్రీనివాసరావు, చంటి, స్వాములు మెచ్చా ఆశీర్వచనాలు స్వీకరించారు. బీఆర్ఎస్ నాయకులు గాజుబోయిన ఏసు, అబ్దుల్ జిన్నా, రూపా రాంబాబు, మణికంఠ, గణేశ్ పాల్గొన్నారు.

కాసోజు శ్రీకాంతాచారికి నివాళి

ఇల్లెందు: శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దండిగాల, ఉద్యమ నాయకులు

ఇల్లెందు, డిసెంబర్ 3: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ దండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ రంగనాథ్, ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, అజ్మీర బావుసింగ్, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, జబ్బార్, డేరంగుల పోశం, ఘాజి, నారపాక వసంతరావు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్‌లో..

బూర్గంపహాడ్: శ్రీకాంతాచారికి నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

బూర్గంపహాడ్, డిసెంబరు 3: తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ, బెజ్జంకి కనకాచారి, చిప్పారాజు, కనసాని కృష్ణమాచారి, కందుకూరి శ్రీనివాసాచారి, కనసాని నాగరాజు, వేదంతా చారి, జలబాక వినోదచారి పాల్గొన్నారు.

ఉద్యోగం పొందిన యువతికి సన్మానం

వసుంధరను సన్మానిస్తున్న గ్రామస్తులు

పాల్వంచ రూరల్, డిసెంబర్ 3 : పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఉల్వనూరుకు చెందిన యువతి బర్ల వసుంధరను గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. ఉల్వనూరు మాజీ ఉప సర్పంచ్ బర్ల లక్ష్మణరావు– సరోజ దంపతుల కుమార్తె వసుంధర ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఏఈఈ. పరీక్షలో ర్యాంకు సాధించి మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉద్యోగం పొందింది. కార్యక్రమంలో రవి, రమేష్, వెంకట్రావు, రోజా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న గౌని నాగేశ్వరరావు

చంద్రుగొండ, డిసెంబర్ 3: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని సీపీఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ) జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు డిమాండ్ చేశాడు. మంగళవారం చంద్రుగొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గాలం పండించిన రైతులకు గిట్టుబాటు ధర కూడా లేదన్నారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు ఎస్‌కే ఉమర్, కుంజ కృష్ణ, ఆదినారాయణ, వెంకట్రావ్, రాజేశ్, జరిన పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

పాల్వంచ, డిసెంబర్ 3 : మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాల్వంచ వర్తకసంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ స్పందించి కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు గూడెపు శ్రీనివాస్, మాధవరావు, టీచర్లు జెరీనా భాను, కామేశ్వరి, అరుజన్, దుర్గా భవానీ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leaders గా కొత్తగూడెం పరిపర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం॥పైన, సంప్ర ॥ 9393055164
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీపీఎస్‌ను విధానాన్ని రద్దు చేయాలి

భద్రాచలం, డిసెంబరు 3: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కృష్ణ అన్నారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన యూటీఎఫ్ మహాసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలకు మిని మంటైం స్కేల్‌తో జీతాలు చెల్లించాలని కోరారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉన్న నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు.

దివ్యాంగ పిల్లలు రాణించాలి: అదనపు కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విద్యాచందన, ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న జీఎం వీసం కృష్ణయ్య, అశ్వారావుపేట టౌన్‌లో ర్యాలీ

భద్రాచలం: దివ్యాంగ పిల్లలతో కలిసి కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి శివనాయక్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 3: దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో సమానంగా రాణించాలని జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం మండలంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల వేడుకల్లో ఆమె మాట్లాడారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు చదువు ఎంతగానో తోడ్పడుతుందని, సాధారణ పిల్లలతోపాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా సమ్మిళిత విద్య ద్వారా చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ సైదులు, రిసోర్స్‌పర్సన్లు శ్రీరాం, అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో..

పాల్వంచ, డిసెంబర్ 3 : పాల్వంచ మండలంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల వేడుకల్లో మండల విద్యాధికారి శ్రీరాంమూర్తి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సమ్మిళిత రిసోర్స్‌పర్సన్లు కనకదుర్గ, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రంపూర్‌లో..

రామవరం, డిసెంబర్ 3 : ఆర్‌సీవోఏ క్లబ్ రుద్రంపూర్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు ఈ పోటీలను ప్రారంభించారు. శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్, మెంటలీ హ్యాండీక్యాపిడ్ స్కూల్ నుంచి , గౌతమీ స్పెషల్ స్కూల్ నుంచి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గట్టయ్య, రజాక్, కోటేశ్వరరావు, శివకేశవరావు, మురళి పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 3: దివ్యాంగులకు ప్రతీ ఒక్కరూ ప్రోత్సాహాన్ని అందించాలని సింగరేణి ఏరియా జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జేకే కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో వికలాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎస్ వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు , డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఉపాధ్యాయులు ప్రవీణ్, సెక్రటరీ రాజేందర్, ఉద్యోగులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 3: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఎర్రగుంట ప్రాథమిక పాఠశాలలో ఐఈఆర్‌పీ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్‌కుమార్, వైద్యాధికారి ప్రియాంక, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్‌లో..

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 3: చేయాలని ధృడ సంకల్పంతో ముందుకు సాగితే ఎటువంటి పనైనా చేయవచ్చని ఎంఈవో ప్రసాదరావు అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుపుకున్నారు. తొలుత దివ్యాంగులు ర్యాలీ నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎం హరిత, వెంకయ్య, ఉపాధ్యాయులు కిశోర్, రాంరెడ్డి, హరిబాబు, రామ్మోహన్, హరీశ్, రామారావు, లక్ష్మి పాల్గొన్నారు.

దమ్మపేట రూరల్‌లో..

దమ్మపేట రూరల్, డిసెంబర్ 3: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ రెడ్డి, ఎంఈవో లక్ష్మి, ఉపాధ్యాయులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్‌లో..

బూర్గంపహాడ్, డిసెంబరు 3: బూర్గంపహాడ్ లోని భవిత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు మంగళవారం క్రీడా పోటీలు, క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. సమ్మిళిత విద్య రిసోర్సు పర్సన్లు నరేశ్, బిందు మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం, డిసెంబరు 3: ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రత్యేక బాలల పాఠశాలను న్యాయమూర్తి శివనాయక్ మంగళవారం సందర్శించి దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, పిల్లలకు తినుబండారాలు, జ్యూస్ అందజేశారు. అంగ వైకల్యాన్ని హేళన చేస్తూ ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ అరుణకుమారి, సతీశ్, శారద, రమణ, సంధ్య, తిరమలరావు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, డిసెంబర్ 3: స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంఈవో ఏ జగన్, సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్లు నీరజ, రవీందర్, నరేశ్, దివ్యాంగ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రవికి రేగా కాంతారావు నివాళి

మణుగూరు టౌన్, డిసెంబర్ 3: మండలంలోని సింగారం పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు చింతా పుల్లమ్మ కుమారుడు రవి మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మండల, పట్టణ పార్టీ కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఆళ్లపల్లి, డిసెంబర్ 3: యూటీఎఫ్ ఆళ్లపల్లి మండల నూతన కమిటీని జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ అధ్యక్షతన ఆళ్లపల్లిలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బీ సురేశ్, ఉపాధ్యక్షులుగా కే కృష్ణ, జీ వసంత, కోశాధికారిగా డీ నాగేశ్వరరావు, కార్యదర్శులుగా జీ చందర్‌రావు, ఎస్‌కే నస్రీన్, జీ వీరన్న, బాబు, టీ రాముతో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

శివాలయం హుండీ ఆదాయం రూ. 3.15 లక్షలు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 3: స్థానిక శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయం హుండీ ఆదాయం గత ఏప్రిల్ నుంచి రూ. 3.15 లక్షలు వచ్చినట్లు ఆలయ మేనేజర్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఆలయంలో ధర్మదాయ, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్‌సింగ్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది హుండీ ఆదాయం లెక్కించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చంద్రుగొండ, డిసెంబర్ 3: మండలలోని మద్దుకూరు గ్రామంలో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

అశ్వారావుపేట, డిసెంబర్ 3: స్థానిక జ్యోతిరావ్ పూలే బాలికల గురుకుల పాఠశాలకు కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ మేనేజర్ వేలూరు సుబ్రహ్మణ్యం ప్రిన్సిపల్ నిరోషకు మంగళవారం రూ. లక్ష విలువ చేసే 30 బల్లలు, 60 కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో వీకేడీవీఎస్ రాజు, కళాశాల ప్రిన్సిపల్ వెలుగోటి శేషుబాబు, దండు శ్రీనివాస రాజు, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రోగ్రాంలో ప్రొటోకాల్‌కు మంగళం

ఎమ్మెల్యే కార్యక్రమానికి పంచాయతీ చెత్త ట్రాక్టర్‌లో తరలిస్తున్న కుర్చీలు

చంద్రుగొండ, డిసెంబర్ 3: స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ వివాదస్పదంగా మారింది. తహసీల్దార్ సంధ్యరాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ప్రారంభం కాగానే అధికార పార్టీ నాయకులు ప్రొటోకాల్‌ను ప్రక్కన పెట్టి ఎమ్మెల్యేతో కలిసి అందజేశారు. దీంతో అక్కడ ఉన్నవారంతా విస్మయం వ్యక్తం చేశారు. అధికారులు నోరుమెదపకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

చెత్త ట్రాక్టర్‌లో కుర్చీలు

ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ కార్యక్రమానికి పంచాయతీలో చెత్త సేకరణ చేయాల్సిన ట్రాక్టర్‌లో కుర్చీలు, ఇతర సామన్లు తీసుకొచ్చారు. అంతే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేయించి ఎమ్మెల్యే ప్రోగ్రాంలో పాల్గొనేలా మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సభకు హాజరయ్యారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

అశ్వారావుపేట: ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు, దమ్మపేట రూరల్: వైద్యాధికారికి వినతి పత్రం ఇస్తున్న ఆశ వర్కర్లు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 3: ఆశా కార్యకర్తలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ నాయకురాలు చీమల రమణ అన్నారు. మంగళవారం మండలంలోని కొమరారం, రోంపేడు గ్రామాల్లోని పీహెచ్‌సీల వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మల్లీశ్వరి, చంద్రకళ, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

ఆశల సమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేట, డిసెంబర్ 3: ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం మండలంలోని గుమ్మడవల్లి, వినాయకపురం పీహెచ్‌సీల్లో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రూ.18 వేల వేతనం, పెండింగ్ బిల్లులను విడదల చేయాలని సూచించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే దశల వారీగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు భారతి, నాగమణి, తిరుపతమ్మ, రాధ, వాణి, చిలకమ్మ, దుర్గా, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ధర్నా

దమ్మపేట రూరల్, డిసెంబర్ 3: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం దమ్మపేట, పట్వారిగూడెం పీహెచ్‌సీల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్ మాట్లాడుతూ ఆశాలకు నెలకు రూ.26 వేలు వేతనం, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.

యూటీఎఫ్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుదాం

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 3: యూటీఎఫ్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుదామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ కిశోర్‌సింగ్ అన్నారు. మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. టీఎస్‌యూటీఎఫ్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై కావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అందరికి నాణ్యమైన విద్య అందించేందుకు సంఘం తరపున కృషి చేస్తామన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా టీ శేషగిరిరావు, ఈ కృష్ణవేణి, కోశాధికారిగా కే అన్నపూర్ణ, క్రీడా కన్వీనర్‌గా డాక్టర్ కే రఘు ఎన్నికయ్యారు. నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలం శ్రీరాముడి ఔన్నత్యాన్ని చాటండి

క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న తుమ్మల

దమ్మపేట, డిసెంబర్ 3: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఔన్నత్యాన్ని విస్తృతంగా చాటాలని ఈవో రమాదేవికి వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తుమ్మల స్వగ్రామమైన మండలంలోని గండుగులపల్లిలో మంగళవారం మంత్రి ఆలయ నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్చకులు పాల్గొన్నారు.

వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3: ఈ నెల 9వ తేదీన అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ వై.రమేష్, ఇన్స్పెక్టర్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 2కే రన్ ప్రారంభం

2కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 3 : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం 2కే రన్ నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోస్టాఫీస్ అంబేద్కర్ సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ ఎంజీ రోడ్ వరకు రన్ నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పోలీస్‌శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితోపాటు పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, డిసెంబరు 3: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న దాసాంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర బెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనాన్ని వైదికులు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

నాయీబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

పాల్వంచ, డిసెంబర్ 3 : పాల్వంచ పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని జిల్లా గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొమరవెల్లి రవీందర్, అధ్యక్షుడిగా ఉప్పెర్ల పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా సోములపెల్లి బాలకృష్ణ, పెడెకంటి హరికృష్ణ, వేలపట్ల శ్రీనివాస్, అవదూర్తి ప్రసాద్, జనరల్ సెక్రటరీగా కొట్టగట్టు రమేష్, చందర్లపాటి మోహన్, సహాయ కార్యదర్శులుగా సమ్మెట రాజు, చంద్రగిరి మణితేజ, సోములపెల్లి శ్రీనివాస్, కొలిపాక భాస్కర్, సింగారపు శ్రీనివాస్, ఉబ్బనపల్లి సాయికిరణ్, అశోక్‌ను ఎన్నుకున్నారు.

హెచ్ఐవీపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ దినేశ్

టేకులపల్లి, డిసెంబర్ 3: సులానగర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు హెచ్ఐవీపై మంగళవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ దినేశ్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలపై విద్యార్థులకు, యువకులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జ విజయ, కౌసల్య సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'వసుధ' సేవలు శ్లాఘనీయం

భద్రాచలం, డిసెంబరు 3: భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రూ.10 వేల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ అనూష అందజేశారు. కార్యక్రమంలో వేగేశ్న శ్రీనివాస రాజు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ

పాల్వంచ, డిసెంబర్ 3 : లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో మంగళవారం పాల్వంచలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. డైనింగ్‌హాల్‌లో ఫ్యాన్లు లేక విద్